# Call on Prime Minister by President-Elect of the 76th UN General Assembly and Foreign Minister of Maldives H.E. Abdulla Shahid

July 23, 2021

# ఐక్యరాజ్యసమితి (యూఎస్) 76వ జనరల్ అసెంబ్లీకి ఎన్నికైన అధ్యక్షుడు (ప్రెసిడెంట్-ఎలెక్ట్) మరియు మాల్దీవుల విదేశాంగ మంత్రి గౌరవనీయ అబ్దుల్లా షాహిద్, ప్రధాన మంత్రితో సమావేశం

జూలై 23, 2021

ఐక్యరాజ్యసమితి 76వ జనరల్ అసెంబ్లీకి ఎన్నికైన అధ్యక్షుడు (ప్రెసిడెంట్-ఎలెక్ట్) మరియు మాల్దీవుల విదేశాంగ మంత్రి గౌరవనీయ అబ్దుల్లా షాహిద్, నేడు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీని కలుసుకున్నారు.

2021 జూలై 7న న్యూయార్క్‌లో నిర్వహించిన ఎన్నికల్లో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ (యూఎన్‌జీఏ) 76వ సెషన్‌కు అధ్యక్షుడిగా ఎన్నికైన గౌరవనీయ అబ్దుల్లా షాహిద్, ప్రెసిడెంట్-ఎలెక్ట్ హోదాలో భారత్‌లో పర్యటిస్తున్నారు.

ఎన్నికల్లో ఘన విజయం సాధించినందుకు గౌరవనీయ అబ్దుల్లా షాహిద్‌ను ప్రధాన మంత్రి అభినందించారు, ఈ పరిణామం ప్రపంచ యవనికపై మాల్దీవుల స్థాయి వృద్ధి చెందుతోందనడానికి నిదర్శనమని ప్రధాని నొక్కిచెప్పారు.

'ఆశావాద అధ్యక్షత' అనే పేరుతో విడుదల చేసిన తన విజన్ ప్రకటనకు సంబంధించి ప్రెసిడెంట్-ఎలెక్ట్‌ను ప్రధాని సత్కరించారు, అలాగే ఆయన అధ్యక్షత సమయంలో భారత్ నుంచి పూర్తి మద్దతు మరియు సహకారాన్ని అందిస్తామని ప్రధాని హామీనిచ్చారు.

ప్రస్తుత ప్రపంచ వాస్తవికతలు అలాగే ప్రపంచ జనాభాలోని అత్యధికుల ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా, ఐక్యరాజ్యసమితి (యూఎన్)కి చెందిన సంస్థలతో సహా బహుళపక్ష వ్యవస్థను సంస్కరించాల్సిన ఆవశ్యకతను ప్రధాని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.

ఇటీవలి సంవత్సరాల్లో భారత్-మాల్దీవుల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు వేగవంగంగా వృద్ధి చెందుతుండటం గురించి కూడా ప్రధాని మరియు గౌరవనీయ అబ్దుల్లా షాహిద్ చర్చించారు. కోవిడ్-19 మహమ్మారి కారణంగా ఆటంకాలు నెలకొన్నప్పటికీ ద్వైపాక్షిక ప్రాజెక్టుల్లో పురోభివృద్ధి పట్ల ప్రధాన మంత్రి సంతృప్తిని వ్యక్తం చేశారు. భారత్ యొక్క పొరుగు దేశాలకు తొలి ప్రాధాన్య విధానం (నైబర్‌హుడ్ ఫస్ట్ పాలసీ) మరియు 'సాగర్' విజన్‌లో ప్రధాన పునాదిగా మాల్దీవులకు ఉన్న ప్రాధాన్యతను ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు.

**న్యూఢిల్లీ**
**జూలై 23, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.